5)భూపాలం

ప॥ హరివారమైతిమి మమ్మవు గాదనగరాదు। తరముగా దికను మాతప్పులు లోగొనరో॥

చ॥ వెన్నడించిసూడువట్టేవిష్ణుమాయ నీకు నేము। యిన్నిటా బంతమిచ్చేము యింక గానరో।
నన్నల వెట్టిగొనేటి సంసారబంధము నీకు। మున్నె కిందుపడితిమి ముంచి దయజూడవో॥

చ॥ ఆడించేటి కామక్రోధాదిజూజరులాల। వోడితిమి మీకు దొల్లె వొరయకురో।
వీడనికర్మమ నీకు వెఱచి పూరి గఱచే-। మీడనె ధర్మదార మాకికనైనా బట్టవో॥

చ॥ దక్కగొన్న మాలోనితనుభోగములాల। మొక్కితిమి మాకు గొంతమొగమోడరో।
యెక్కువ శ్రీవేకటేశు డేలె మాజన్మములాల। గక్కన వేడుకొంటిమి కపటాలు మానరో॥